


తాతయ్యపేరే తనకూ పెట్టారు. ఆయన రమణయ్యగా చెలామణీ అయితే యితను రమణమూర్తి అయ్యాడు. ఆయనలా బుగ్గమీసాలు, తట్టలాంటి తలపాగా, పొటి నూలుపంచా, లాంగుకోటూ యితనికి లేవు. కానీ యితనికి వాటిమీద భక్తిలేక పోలేదు. ఇంతకీ తాతయ్య అంటే అతనికి జాలివేస్తుంది. ఎంత మనసైర్యంలేని మనిషి! తను విన్నదేమంటే, ఒకనాడు తాతయ్య మంచి యౌవనంలో వున్నప్పుడు తన తోటలోనికి తనపాలేరుకూతురు గడ్డికోసుకోడానికి వచ్చిందట. దానిఒళ్ళు వంపులు చూసి సమ్మోహితుడై. రంభలాంటి భార్య వుండగా, దానికి దాసోహమని ఒక యిల్లు కట్టించి మరీ, అందులో వుంచాడట. తాతయ్యకూ ఆమెకూ కలిగినపిల్లల పిల్లలను చూస్తున్నాడంటే యిందులో అబద్ధం యేమీ లేదు. తను ఆపేరుగలవాడైనా అంతహేయానికి ఒడిగట్టడం సర్వకల్ల అనుకున్నాడు మూర్తి. చచ్చిన తాతయ్య ఒకేకొడుక్కి ఒక చక్రవర్తికి పెళ్ళి చేసినట్లు చేశాడట. ఏడురోజులపెళ్ళికి యేడుగ్రామాల ప్రజలకు సంతర్పణచేశాడు. ఏడు భోగం మేళాలు యేడుపట్టణాలనుండి తెప్పించాడట. పెళ్ళికొచ్చినవాళ్ళందరికీ బట్టలు పంచిపెట్టాడట. ఆస్తిలో నాలుగోవంతు పూడిపోయినా, యీరోజుకీ ఆ చుట్టుపట్ల పల్లెల్లో యీ పెళ్ళి గురించే చెప్పుకుంటారు. ఇంత పటాటోపంగా పెళ్ళిజరిగినా యిందరి ఆశీర్వచనాలుపొందిన జంట జీవితకాలమంతా తగువులతోనే గడిపారు. తండ్రిపోయేసరికి మూర్తి పదిహేనేళ్ళవాడు. అంతా తన నెత్తిమీదే పడింది. తన యింజనీరింగు చదువయి ఉద్యోగం చూసుకొని తన పెళ్ళి తనే నిర్ధారించుకోవలసి వచ్చింది. అతని తాతయ్య, తండ్రి పెళ్ళిళ్ళలో చేసినపనులు తను సమర్థించలేకపోయాడు. పెళ్ళి అనేది ఒక పవిత్రబంధం. ఆబంధంప దేమ్మహాసూత్రంలోయెంతోనిశ్శబ్దత వుండాలి. హృదయంనించి వుబికే భక్తిలా ఆ క్షణంలో ఆపెళ్ళి తాలూకు పవిత్రత ఆవరించాలి. ఆట్టహాసమైనదేదీ అతను సహించలేడు. అన్ని హంగులున్నా ముగురురంగు చీరకట్టివంగున ఒక అమ్మాయి నచ్చలేదు. ఒకయింటికి పెళ్ళి చూపులకువెళ్ళి ఆయింట్లో చదకబారు డిటెక్టివ్ నవలలు చూసి తిరిగి వచ్చేశాడు. తనపెళ్ళి తనకు తప్పించి మిగతా వారికి ఒక సమస్య అయిపోయింది. వీడికి వచ్చినపెళ్ళాం యెక్కడా దొరకదన్నారు కొందరు.

కానీ ఒకరోజున విధిలేక దూరపుబంధువులింట్లో పెళ్ళి, అమ్మ బగులు తనే వెళ్ళవలసివచ్చింది. ఆ పెళ్ళిలో ఒక అమ్మాయిని చూశాడు. ఎందుకో ఆమెవేపు, ఆ అమ్మాయి తనవేపు చూడకపోయినా మరీ మరీ చూడా బుద్ధిపుట్టింది. చిన్న ఒంటి తెల్లపొడితో

ముక్కుపుడక వుంది. వాలుజడకు జడ గంటలు వేసుకుంది. ముఖానికి పౌడరు లేదు. ముఖం స్వాభావికమైన అందంతో కొంతంత సిగ్గును కలుపుకొని వుంది. ఆ కట్టిన ఆకాశం రంగు చీరతో ఒక ఉపాకన్యను చూసినట్లయింది తనకి. చదువుకుందని విన్నాడు. చదువుకున్నా యీమె రంగు మార్పులేదు. ఏ దేశంలో పుట్టిందో ఆ సంస్కృతినించే తన ఆహారం పీల్చుకొని దక్కగా నమ్రతతో మెసలుతోంది లాలిత్యంతోపాటు హుందా, మర్యాద ఆమెలో గోచరించాయి. చలాకీతనంకన్నా కొద్దిపాటి విచారం ఆ ముఖంలో కనిపించగానే యీ పిల్ల తప్పక నా పెళ్ళామౌతుందని నిర్ధారించుకున్నాడు.

కట్నంకానుకలు లేకుండా ఒక ఇంజనీరు అల్లుడుగా వస్తుంటే యెవరు సంతోషపడరు? వేగిరం పెళ్ళిచేస్తే యింకెవరూ మనసు మార్చరని సాధారణంగా పెళ్ళికూతురు తండ్రి తొందరపడ్డారు. కాని ఈ తొందర తను పడలేదు. "మీ వాళ్ళంతా మా పల్లెటూరు వచ్చి మా మంచీ చెడ్డా చూసుకున్నాక అప్పుడు సంబంధం స్థిరం చేసుకుందాం" అన్నాడు. ఈ మాటలూ, ఈ పెద్దమనిషితరహా తన కెంతో నచ్చింది. పెళ్ళి స్థిరమైంది. అచ్చు తెనుగులో పసుపురంగు కాగితంమీద హోదాలసంపర్కం లేకుండా శుభలేఖ అచ్చొత్తింపించాడు తనకు నూట్లూ బూట్లూ కొక పాటినూలు పంచెలే కావాలన్నాడు. తన ఉద్దేశాలు, భావాలూ కలవాళ్లు తనకు తారసిల్లకపోవటంవలన తనకు మిత్రులు లేరనే చెప్పొచ్చు. తెలిసిన బహు కొద్దిమందిని తన వెంట తీసుకవెళ్ళటం తనకు యిష్టంలేదు. పెళ్ళిలో యేవేవో పండికొక్కు చేష్టలు చేస్తారు. అవి తనకు నచ్చవు. అంచేత తన యీడువారు తనొక్కడే పెళ్ళికి ప్రయాణమైంది.

ఆ కుగ్రామంలో తన మామగారిది ఒక్కటే పెంకుటిల్లు. మిగతావన్నీ గడ్డితో నేసినయిళ్ళే మామగారు గ్రామకరణం. ఆ వూరు తన కెంతో నచ్చింది. ఒక చిన్న యేరు గలగల పారుతోంది. తూర్పువేపు ఒక శివాలయం. ఊరిలో మామగారి యింటి దగ్గరలో చిన్న బడికూడా వుంది. వీళ్ళకిచ్చిన విడిదిలో సంతృప్తిగా కూర్చున్నాడు. ఆ సంతృప్తి తనలో అట్టేసేపు లేదు. ఏ అట్టహాసం వుండకూడదని అనుకున్నాడో అదే వుంది యీ పెళ్ళిలో! మామగారు మంచి సూటు కొన్నారని విన్నాడు. పెద్ద యింజనీరుకదా పెళ్ళిలో అది వేసుకోవాలని పట్టుపట్టున్నాడు. కట్నం పుచ్చుకోకపోయినా ఆ డబ్బు విలువ బంగారం కూతురుకు తగిలిస్తున్నారు. బ్యాండు మేళం పట్నంనించి వచ్చింది. ఊరంతటికీ సంతర్పణ జరగబోతోంది. ఈ వైభవానికి తల్లి సంతోషపడ్తూంటే మూర్తికి చిరాకెత్తుతోంది. ఈ అన్నిటివలన వచ్చిన చిరాకు లౌడ్‌స్పీకర్లు తొలిసారి వాగగానే ఒక్కసారి పగిలి ప్రజ్వరిల్లింది. ఇదేమిటి పెళ్ళా లేక సంతా అనుకున్నాడు. ఈ యెడ్వర్టైజ్మెంటు అంతా దేనికి? పెళ్ళితాలూకు పవిత్రతనంతా కాల్చేసే కప్పల డప్పుల్లా యీ గంధరగోళమేమిటి? ఇంకెంతసేపో ఆలోచిస్తూ కూర్చోలేకపోయాడు. లేచి పెళ్లిపందిరి వేపు నడిచాడు.

ఆ కామిక్ రికార్డు విని సంతోషంతో గెంతుతున్న కుర్రకుంకలు అగపడ్డారు. ఆనందంతో తలలూపుతున్న పల్లెప్రజ తారసపడ్డారు. పసందుగా వుందని మురిసి వెలిగే పల్లెపడుచులూ కనపడ్డారు. తొలిసారి పాటల యంత్రాన్ని యీ వూరికి రప్పించి తమ కింత ఆనందాన్ని యివ్వటానికి కారకుడైన ఆ పెళ్ళికొమరునిపై అందరిదృష్టి పడింది.

ఆ పల్లెప్రజల సమూహాన్ని చూడగానే అపమితి వచ్చే అగపు బలవంతాన మింగివేశాడు. గొంతుకలో వెలక్కాయపడ్డట్టయిపోయింది.

ఇంతలో అగుంపును తోసుకుంటూ ముందుకు వచ్చి నిల్చుంది ఒక యువతి. కొంత అలజడి జరిగినా ఆ చెదరిన జుత్తుతో ఖాతిరు లేనట్లుగా నిల్చుంది. ఆ మరుక్షణంలో పాట విని ముఖం వెలిగిపోతోంది. మబ్బుల బయట నించి వచ్చిన చందమామలా వుంది. ఆశరీరం చాలా పొందిగ్గా, బిరువుగా, నిదానంగా వుండి ఆమెను వుషారుగా వుంచింది. ఇరువేపులనున్న మగవాళ్ళు ఆమెతో సరసాలకు లంకించుకున్నట్లు వాళ్ళ ముఖభంగిమలు చెప్తున్నాయ్. ఆమె వీటిని చాలా చులకనగా తీసుకుంటోంది. శరీరాన్ని తాకుతున్నా, ఆమె పట్టించుకోవటం లేదు.

మూర్తి వేపు యెగాదిగా చూసింది. ఆకళ్లలో కళ్ళెంవున్నట్టుంది మూర్తి అక్కడ నించి వెళ్ళిపోయాడు. ఆమె అంటే అసహ్యించుకోబోయాడు. ఆమె గురించి అనుకోకుండా వూహించుకోసాగాడు. బహుశః మదపిచ్చి వుండవచ్చు లేదా తన వారెవరూ లేకపోవచ్చు. ఆశరీరం అలా నిగనిగలాడేటట్లు వుంచడానికి దానినే అమ్ముకుంటూ వుండవచ్చు. లేకపోతే అంతమంది మగవాళ్ళు అంత చనువు తీసుకోరు. సరే యిలాంటివాళ్ళ గురించి తలుచుకోవటం మెంగుకని వూరుకోబోయాడు. ఇంతవరకూ యిలాంటి పరిస్థితిలో తను యిరుక్కోలేదు. ఇలాంటి జాకెట్లు లేని జవ్వనిని చూడనూ లేదు. యీ మెలో తన తాతయ్య చూసిన పాలేరు కూతురు అగపడింది. తాతయ్య వేగంతో వొచ్చాడు గానీ తాతయ్య బుద్ధితో యీరమణమూర్తి పుట్టలేదు అనుకున్నాడు.

ఉదయం జరగవలసిన తంతు అంతా జరిగిపోయింది. ఆ పల్లె పడుచుతోపాటు చాలామంది యీతంతు అంతా తిలకించారు. అలక పెళ్ళికొడుకు అయ్యాడు. విధిలేదు. దేవాలయంఎగ్గర ముకాం వేశారు. తన జటువాళ్లెవరూ లేరు. ఉన్నవాళ్లయినా తనవూహలకూ పోహాలకు సరిపడేవాళ్ళు కారు. సాయంత్రంవరకూ దేవాలయం మండపం చివర కూర్చొని నీలి ఆకాశంవేపు, తోటలో పువ్వులూ, వాటిపై వ్రాలే తుమ్మెదలవేపు చూస్తూ దారిపోయే వాళ్ళ మాటలూ, శబ్దాలూ వింటూ కూర్చున్నాడు. ఎవడో కుర్రకుంక నందివాహనంపైనున్న గంటను వాగించాడు. అది మ్రోగి చాలసేపు 'గీ' మంటోంది. ఉదయం జరిగిన సంఘటన యింకా తన మనస్సులో అలానే 'గీ' మంటోంది.

అదెవరో బజారు మనిషి. ఆ మెగురించి తనెందుకంతగా తల పాడు చేసుకోవాలి. తను కాంక్షించిన వస్తువు తన భార్యగా దొరికింది. రమణమూర్తికీ రమణయ్యకు చాలా తేడావుంది అనుకున్నాడు. ముహూర్తం వేకువఝామున పడింది. అంతవరకు దేవాలయంలో వుంచడానికి యిష్టంలేక చీకటికాగానే పెళ్ళికొడుకును బడిలోనికి తీసుకవచ్చారు. పెట్రోమాక్సు దీపం వెలుగుతోంది. తనతో కొంతసేపు నలుగురైదుగురు వున్నారు. వాళ్ళ మాటలేగాని మూర్తి కలుగజేసుకోలేదు. కొందరు విసిగి వెళ్ళిపోయారు. ఇదరు ఆ చాపలమీదే దొర్లుతున్నారు. పెట్రోమాక్సు దీపం అంతరాయంగావుంది. అంత వెలుగు తనకూ పడలేదు. ఆ లైటు అవసరం పెళ్ళియింట్లో వుంది. హరికేన్‌లాంతరు తెప్పించి యీ దీపం పంపేశాడు. కొంత ప్రశాంతం అనిపించింది. చివరకు తనతో మిగిలిన యిద్దరిలో ఒకడు వుండీ వుడిగీ టోపర్లు తీస్తున్నాడు. ఇంకొకడు ప్రశాంతంగా నిద్దరపోతున్నాడు.

"ఏరా నువ్వు ప్రేమించిన ఆమెతో నీ వివాహ మెప్పుడో తెలిసికోవచ్చా?"

"దానికేం వినాయకచవితి వెళ్లిన మొన్నాడు."

"వచ్చే వినాయక చవితే!"

"కాదు ఏ సంవత్సరపు వినాయక చవితో తేలలేదు"!!

—బొడ్డుపల్లి కృష్ణావధాని, కొవ్వూరు.

సుఖాంత చలన చిత్రము



దగ్గు
నివారించ
బడును

నా దగ్గు భరించ లేనంత ఎక్కువైంది నేను సరియైన పనిచేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ సీసా కోసం సరాసరి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లితిని. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించుచుండగా, నా బాధ మాయమైంది.

అందరి శమనకర ఆవిరులు క్రిములను నిర్మూలించినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గిరుంచుకొంటున్నాను.

# పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు, దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు, మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

FPY-52 A TEL

సోల ఏజెంట్లు: దాదా & కంపెని, 86, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-౧.

# ★ పెళ్లి ★

బడికి రెండు వేపులా ద్వారాలున్నాయ్. చాలా రాత్రయినా మూర్తికి నిద్దర రాలేదు. చదువుతున్న పుస్తకాన్ని మూడిచి దీపం తగ్గించాడు. బడివెనుకకు వెళ్ళాడు. శుక్లపక్షపు దశమి చంద్రుడు చిరు నలుపు మేఘాలతో కప్పబడుతున్నాడు. అక్కడక్కడ చిన్న చిన్న ఒయాసిస్సుల్లా నీలాకాశం, అందులో కలువల్లా చుక్కలు తప్పించి మిగతా ఆకాశమంతా యెడారిలాంటి తెల్ల మబ్బుల్తో నిండి పోయుంది. అతను గొణుక్కుంటే ఆ మిణుకు మనే నక్షత్రాలకు వినిపించేటంత ప్రశాంతంగా వుంది. ఆ వెనుకనున్న చెట్లైనా శబ్దం చెయ్యలేదు. మూర్తిని ఈ ప్రకృతి లాలించినట్లయింది. ఈ శోభకు శరీరం పులకరించ సాగింది. ఇలాంటి ప్రశాంతతే యీ హృద్యమైన వాతావరణమే, యీ మనోల్లాసమే ఆ మూడుముడులూ పడేటప్పుడు కావాలని కోరుకున్నాడు. తన కాబోయే భార్యయెదురుగా ఒక దారంతో కట్టిన పసుపుకొమ్ముతో అర్పిస్తే యీ మనసుతో యిలానే కట్టేవాడిని అనుకున్నాడు. అరణ్యం మధ్యంలో ప్రశాంతంగా జరిగిన శకుంతలా, దుష్యంతుల వివాహమే నిజంగా వివాహం అని తన వుద్దేశం.

అతనిదృష్టి బడికిపొరుగునే వున్న చిన్న పాక వేపు పోయింది. దీపపుబుడ్డి వెలుగుతోంది. ఆ వెలుగులో అక్కడే కూర్చున్న ఆమెవైపు చూశాడు. అచ్చంగా ఆమే— ఊహించని కల్లోలాంటి చూపులను ప్రసరించిన ఆమే! అతనివేపు చూస్తోంది. మూర్తి యిటూ అటూ చూశాడు. ఎవ్వరూ లేరు. అతని కాళ్లు వణికాయి. బడిలోనికి వచ్చేశాడు. గుండెలో గడగడలింకా పోలేదు. ఆమె పెరటినుంచి వచ్చి గుమ్మం దగ్గర వంగిచూస్తున్నట్లుంది. ఎవ్వరూ లేరు... లోకం అంతా నిద్దరపోతోంది— తనూ ఆమె తప్పించి! వెలుగునిచ్చిన చందమామ కూడా దాగుండిపోయాడు. ఒక్కసారి ఆమెను ముట్టుకోవాలనిపించింది మూర్తికి. తన తాతయ్యను తను చేసిన దూషణ జ్ఞప్తికి వచ్చింది. ఆ నును పైనశరీరంతకి పట్టుకుంటే యెలావుంటుందో— మళ్లీ తన జన్మలో యౌవనంలో యింత అరయవాల పొందికతో అజంతాశిల్పంలా వున్నవని తను తాకే అవకాశం దొరకదు. కోరిక ఆశయాలను జయించేసింది. లేచిమళ్లీ పెరటిలోకి వెళ్లాడు. దీపం ఆరిపోయివుంది. కానీ ఆమె ఒంటరిగా కూర్చున్నట్లు గమనించాడు. ఆమె ఇతనిని చూసి లేచినిల్చుంది. ముందుకు వచ్చింది. ఆ పెరటికి తాటాకులతో

చిన్న ఆవరణ కట్టి వుంది. ఆమె అక్కడే నిల్చొని తనవేపే చూస్తోంది. ఇటూ అటూ చూశాడు. ఎవ్వరూ లేరు. మెల్లగా అక్కడికు వెళ్లాడు. ఆమె కాస్త ముందుకొచ్చింది ఆమె మీద చెయ్యి వేశాడు. ఒళ్లంతా గగుర్పాటు చెందింది. ఆమె నవ్వుతూ చేతులువుంచి ఒక్కసారిగా ఆమెను కౌగలించుకున్నాడు.

ఆ క్షణంలో భయం వేసింది. ఎవరో తనను చూస్తున్నట్లు అనిపించింది. అక్కడి నుండి కదలిపోబోతుంటే ఆమె చెయ్యి పట్టుకుంది. ఆమె చేతికి రిస్టువాచీ తగిలింది. అది కావాలన్నట్లు ఆవాచీని పట్టుకొని విప్పబోతోంది. తనే విప్పేశాడు. ఆమె చేతిలో పడేశాడు. బడిలోనికి గబగబ వచ్చేసరికి అంతా నిద్రపోతున్నారు. మనస్సు కుదుట పడింది.

ఆమెను ఆ సమయం చూపినా మేమిటికీ ఆమె వారుకునే యీరాత్రివుండే యిలా జరగటం అంతా కలగాని-నిజమేలా అవుతుందనుకున్నాడు. ఆ అనుభూతి కొంతసేపువున్నా ఆమె వెచ్చనైన కౌగిలినించి అంత వేగిరం తప్పించుకొని యెలా రాగలిగానని అనుకున్నాడు. మనసులో వుద్వేగం శాంతించాక తను యెంతపని చేశానని విసుక్కున్నాడు. తనూ రమణయ్య అయిపోయాడని ఆవేదన చెందాడు. తతయ్య లోకం కళ్లు కప్పలేదు. తనో-లోకం కళ్లు కప్పాడు. కాని తనకళ్లు కప్పగలడా? ఎంతో పొరపాటు చేశానని నొచ్చుకుంటుంటే యింతలో తనకు పెళ్లిపీటల మీదికి పిలుపుకోసం మనుషులు వస్తున్న అలజడైంది. ఎంతో నిద్రపోతున్నట్లు నటించాడు. వచ్చినవాళ్ళు లేపగానే బరువుగా లేస్తూ "అప్పుడే టైమయిందా?" అన్నాడు

"కాలేదూ? మా వాచీలు తప్పయితే—నీది చూడు..." అని యెవరో అంటే అలవాటు కొద్దీ చెయ్యి చూస్తూ చప్పున చేతిని దించాడు. "ఏది నీవాచీ" అన్నాడొకడు.

"పోయింది" చప్పున సమాధానం మూర్తి నోటినుంచి వచ్చేసింది. తరవాత వచ్చే రాద్ధాంతం సంగతి తనకు స్ఫురించలేదు.


'అయ్యో! రాత్రి నే వెళ్లిపోయేముందు చేతిలో చూశానే...'

"అయినా ఏంపోయాడు? దొంగవూరు. పెళ్లి కొడుకు దగ్గరే వెయ్యాలా కన్నం?" ఇంకొకడు అంటున్నాడు

"అంత మంచి నిద్దర లేపే యెలా బాబూ?"

'పెళ్ళికొడుకది—చాలా ఖరీదైన వాచి... పోయిందట!'

ఎవరినోట చూసినా యిదే మాట— ఊరంతా యిదేమాట. కరణంగారికి ఎన్నడూ లేని పౌరుషం వచ్చేసింది. ఆ క్షణంలో వెతికించే అవకాశం లేదు — ముహూర్తం దగ్గ




చిత్రం: జె విద్యాసాగర్, హైదరాబాదు.

రతోంది — తాను ఇంత అమర్యాద తెచ్చిన దొంగని పట్టి శిక్షిస్తానని భీష్మించుకున్నాడు.

పెళ్లి అయిపోయింది. కూతురు అత్తవారింటికి ప్రయాణమౌతోంది. అయినా వాచీ దొరకలేదు. ఈ వాచీ గురించి యింత గొడవెందుకు చేస్తారని అల్లుడు వద్దన్నకొద్దీ మామగారికి పట్టుదల హెచ్చిపోయింది. భక్షించడానికి నోరు తెరచిన పులిలా కాసుకొని వున్నాడు.

భార్య తనయింటికి వచ్చింది. తొలిసారి ఆమెను ఒంటిగా కలుసుకోవటం తన ఇంట్లో బాగా అలంకరించబడిన గదిలో జరిగింది.

ఆమె దించిన ముఖము చేతితో మెల్లగా యెత్తాడు. ఆ వాలుకళ్లు తన నేదో ప్రశ్నించినట్లు భ్రమపడ్డాడు. తనలో ఏదో తొట్రుపాటు, భయం పెనవేసుకున్నయ్. తను కోరుకున్న భార్యను ఎంత నిర్మలహృదయంతో చూసుకోవాలనుకున్నాడో అది కాలేదు. చీకటిలో ఏదో తను ఎన్నడూ చెయ్యననుకున్నది చప్పున ఉద్రేకంతో చేసేశాడు. పరీక్షకు నిలవలేకపోయాడు. జీవితంలో నీతిమంతుడుగా వుంటాననుకోవటం చాలా తెలివితక్కువ ఆలోచన. కొందరు నీతిమంతులయ్యారంటే అలా వుండటానికి వాళ్ళ జీవితంలో పరిస్థితులు ఏర్పడతాయి. చేసినతప్పు చెప్పుకుంటే కొంతమనసు కుదుటపడుతుంది. ఆత్మాభిమానం దెబ్బతిన్నా అర్థంచేసుకునే ఊహ భార్యలో ఉంటుందని, ఆమెయెదరగా దొంగలా సంచరించేపరిస్థితి పోతుందని నోరు విప్పాడు ప్రక్కనే కూర్చుని.

"చేసినతప్పు చెప్పటం మంచిది. ఒక అమ్మాయిని—అది ఒక పల్లెటూరిపిల్లను ఇదివరకు ముట్టుకున్నాను—ఆమెకే నా వాచీ..."

ఇంకా తననోట వివరంగా చెప్పటానికి మాటలు రాకముందే ఆమె తల చాలా క్రిందికి దించేసింది. ఆమాటలు భార్యను చాలా బాధించాయని తెలుసుకున్నాక మరి మాట రాలేదు. తను మామూలుగా వూహించుకుంటే తమ తొలినాటిరాత్రి దివ్యసీమలో విహారంలా వుండేది. మరుచటిరోజు ఉదయానికి ఆమెముఖం యేడుపుగలన వుబ్బిపోయి వుంది. మనసులు చాలా యెడంగా పోయాయి. ఇంట్లో సాయంత్రం ఆమె తల్లి ముఖం అదోలా పెట్టి యేదో గొణుక్కోవటం విన్నాడు. కుటుంబాచారం యెటుపోతుందన్నట్లు మాటల్లో హేళన ధ్వనించింది. మూర్తి నివ్వెరపోయాడు. వెతికివెతికి చివరకు తన నిజాయితీని అర్థం చేసుకోలేని భార్యనా ముడిపెట్టుకున్నానని చాల బాధపడ్డాను. మొగుడు చేసిన తప్పిదాన్ని దాచలేని యిల్లాలుతో తనెలా కాపురం చేయగలననుకున్నాడు. కళ్లంట నీరు వుబికిపోయింది. మూడు రాత్రులూ మూడు యుగాల్లా గడిచిపోయాయ్.

అత్తవారింటికి తనకు వెళ్లాలని లేదు. కానీ ఆచారం ప్రకారం వెళ్లితీరాలని అమ్మ పట్టుపట్టడంవలన వెళ్ళాడు. అత్తవారింట్లో అమ్మలక్కలు గుసగుసలాడుకోవటం చూసి అక్కడినుంచి యెవరితో చెప్పకుండా పారిపోవాలనిపించింది. అతను వచ్చిన మరుదటి రోజు ఒంటిగా తనకిచ్చినగదిలో కూర్చున్నాడు. మనసు యెన్నో విధాలుగా

# ★ పెళ్ళి ★

...పోతోంది. జీవితంలో యేది ముఖ్యమైనదో అదే తనకు కొరత అనిపించింది. మనసుపడి వచ్చిన భార్య—అర్ధాంగి లేదు! ఏకాకి తను—కిటికీగుండా వీధిలోనికి చూస్తున్నాడు. గప్పున మానవ సమూహం యిటువేపే పరుగు నడకలతో వస్తున్నారు. అప్పటికి వీధివరండాలో మామగారు యెవరితోనో లోకాభిరామాయణం వల్లిస్తున్నాడు. ఆ సమూహంమధ్య ఒక యౌవని తలదించుకుంటూ నడుస్తోంది. వీళ్ళంతా నిజానికి ఆమెను తాళ్లతో కట్టియీడ్చుకొని వచ్చినట్లుంది.

"బాబూ! దొంగ దొరికిపోయిం"దని అరిచాడు వుద్రేకంగా సంతోషంతో ఒకడు.

వాచీని బాబుగారిచేతికి అందిచ్చాడు. కరణంగారు పళ్ళు పటపట లాడించారు. పులిలా మింగడానికి వుద్రిక్తుడయ్యాడు. చుట్టూ జనసమూహం అలానే ఆమెవేపు చూస్తుంటే, ఆ వాచీ తెచ్చిన పెద్దమనిషి.

"అమ్మజూపింది—ఎలా గొచ్చిందో అంటే మాటాడదు."

"ఎవరిచ్చారే అని అడిగినా చెప్పదు." ఇంకొకడు అంటున్నాడు.

"దీనికెవరు యిస్తారు. అబ్బాయి నిద్దరమత్తున వుంటే అపక్కనే యిల్లుకాదు బాబూ—తీసుకపోయింది—ముండ!"

ఒకడు గబగబ ఆమె దగ్గరకు వెళ్ళి "బాబుకే కాదు—వూరికే తెచ్చావు అపఖ్యాతి దొంగముండ!" అంటూ ఒక్క లెంప వేశాడు. కిటికీలోనించి చూస్తున్న మూర్తి బుగ్గ తడుముకున్నాడు. కళ్ళు తడిసి పోతున్నయ్. అంతలో కరణంగారి హుంకరింపు వినిపించింది.

"నిజం చెప్పు—నీవే దొంగలాడావా? లేక నీసరసు లెవరైనా దొంగలాడి యిచ్చారా? చెప్పు!"

ఆమె మాటాడలేదు. "చెప్పకపోతే పోలీసులకు అప్పచెప్పేస్తాను—బేడీ లేసి ఖైదులో పెట్టేస్తారు!"

ఆమె గాబరాగా కళ్ళెత్తి చూసింది. ఆకళ్లు తడిసిపోయివుండటం మూర్తిగమనించాడు. అవకాళ్లు విరిగినట్లయిపోయాయి.

"ఊఁ చెప్పు" ఫీంకరించాడు కరణం.

"నానే దొంగలాడాను బాబూ!" అంతే మరి మాటాడకుండా తలదించింది.

"ఫో!" అని అరిచాడు కరణం. మెల్లగా ఆలాతలదించుకుంటూ కదలిపోయింది. ఆమె ఒక్కొక్క అడుగు వేస్తుంటే మూర్తిగుండె కంపిస్తోంది. ఒక్కొక్క కన్నీటి బొట్టూ రాల్తోంది, జుత్తుపీక్కుని.

"ఇప్పుడే నేను అవినీతిపరుడ్ని—ఆమెను తాకినప్పుడు కాదు!"

ఎవరో వస్తున్నట్లు గమనించి గబగబ కళ్లు తుడుచుకున్నాడు వచ్చిందమరెవరూ కాదు భార్య—చేతిలో వాచీ పట్టుకొని—తొలిసారి ముఖంలో చిరునగవు చిందులు త్రొక్కుతోంది. ఉల్లాసంగా,

"ఎంత తమాషా చేశారూ? నన్ను నమ్మించేశారు మీమాటల చాకచక్యంతో? బలే వారు—ఇంతకీ నా తెలివితక్కువననాలి? ఆమాత్రం తెలుసుకోలేకపోయాను. ఆ బజారుకుండతో మీకేం సంబంధం? అందులో పెళ్లి సమయంలో? దొంగతనం చేసింది యెవరికోసం ఒప్పుకుంటుంది? మీ పుణ్యం వుంటుంది యిలా నన్నెప్పుడూ ఆడించకండి"

ఆమె భర్తచేతిలో వాచీ తగిలిస్తుంటే మూర్తి వెకిలిగానవ్వుతూ "మరి నిన్నెప్పుడూ యిలా ఆడించనులే!" అన్నాడు. ఆనవ్వు ఆమెకెంతో ఆనందం తృప్తినిచ్చాయి.

ఇంట్లో యింకా అత్తగారు ఆ వాచీ దొంగమీద శాపనార్థాలు కురిపిస్తోంది. బయట మామగారు ఆమెనీచమైన జీవితాన్ని, బహుశః ప్రశ్నించిన పొరుగూరి పెద్దమనిషితో కామోసు వల్లిస్తున్నారు. ఇదంతా వింటున్నాడు...ఆరాటపడిపోతున్నాడు.

మూర్తి చీకటిపడేవరకూ తనగది కదల్లేదు. ఆమెగురించే ఆలోచించుకుంటున్నాడు. మట్టిలో పుట్టింది—మట్టిలో పెరుగుతోంది—తండ్రియెవడో తెలీదు. తల్లి శాశ్వతంగా కళ్లుమూసింది. వాళ్లిద్దరికి పెళ్లి అవగా యిది పుట్టలేదు, దీనికి పెళ్లి లేదు. ఆమెపెళ్లిలో జరిగే తంతు చూడ్డానికి నోచుకోలేదు—జీవితమే ఒకశూన్యం—కడుపే జీవితం—కడుపే నిత్యశూన్యం—చివరకు ఈశూన్యం శూన్యంలో కలిసిపోతుంది!

తనపెళ్లి యెలా వుండాలనుకున్నాడో అలా జరగలేదు. లేనిపోని అట్టహాసం—కోరుకున్న ఆ ప్రశాంతతే లేదు! తనతాతయ్య పెళ్లిలోనూ ప్రశాంతత లేకపోయుంటుంది. ఆ పాలేరు కూతుర్ని చూసినప్పటి సమయమే ప్రశాంతమైనదేమో! నిజంగా పెళ్ళిఅనే అనుభూతి ఆ క్షణాన్నే కలిగిందేమో? అలాంటి ప్రశాంత సమయాన్నే—తనూ యీ యౌవనిని కలుసుకున్నాడు—అయితే తాతయ్యలా తను చెయ్యలేదు—కాలం మారిపోయింది. తను ఆపనిచేస్తే లోకంగుమ్మెత్తిపోస్తుంది. తను నేరసు డౌతాడు.

మంచి రాత్రివేళ భార్యకు తెలివివచ్చింది. "ఎక్కడికు వెళ్లా" రంది. "ఇప్పుడే బయటకు" అన్నాడు. ఆమె అతనిని గట్టిగా దగ్గరకు చేర్చుకొంది—అతని సర్వస్వం తనదే అన్నట్లుగా!

తెల్లారు ఝామున యిప్పుడు దొంగగా, కూడా పేరుపడిన ఆ జవ్వని కళ్లు నులుపుకుంటూ పెరటితలుపు తీసింది. అడుగు ముందుకు వేసేటప్పటికి కాలుకేదో తగిలింది. ఒక్కసారి ఉలిక్కిపడి చూసేసరికి యేదో తెల్లగా అగపడింది. బుడ్డీ వెలిగించి చూస్తే ఒక తెల్లటి సంచీ—లోపలకు తీసుక వెళ్లి విప్పేసరికి అందులో డబ్బు! ఇంత డబ్బే! ... ఆ డబ్బుతోపాటు చిన్నదారం కట్టిన పసుపుకొమ్ము వుంది. ఆమె ఆ పసుపుకొమ్మును అక్కడ పారేసి ఆ డబ్బును కర్ర పెట్టెలో దాచుకుంది. ★

